ప్రజాశక్తి
ఆదివారం 28 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'జిఎస్‌టి 2.0'పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జిఎస్టి 2.0 ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వరకు జిఎస్టి 2.0 పై కమర్షియల్ టాక్సెస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన పెం పొందించే విధంగా ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ఫలాలను ప్రజలు వ్యాపారవేత్తలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. జీఎస్టీ తగ్గుదల వలన కొన్ని నిత్యావసర వస్తువులు, వైద్య సేవలో మందులు విలువలు తగ్గుతాయని ఆయన తెలిపారు.

రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు..!

- ○54 ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ○రైతుకు గిట్టుబాటు ధర కల్పనే ధ్యేయం
- ○కలెక్టర్ శుక్లా ప్రత్యేక చొరవ
- ○రీసైక్లింగ్ జరగకుండా చూసేనా..!

ప్రభుత్వం రైతులకు మద్దతు ఇవ్వడానికి ముందుకొచ్చింది. రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు...రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ధ్యేయంగా ఈ కేంద్రాలు పనిచేయనున్నాయి...గతంలో సుమారు 270 కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రస్తుతం 54 కేంద్రాలను ప్రారంభించనుంది. రైతుల నుంచి ఎంతైనా ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేశామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.. కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవ చూపినట్లు సమాచారం. జిల్లాలో రైతు పక్షపాతి అధ్యయనం చేసిన ఆయన ప్రభుత్వానికి నివేదిక పంపారు. ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరినట్లు తెలిసింది..ప్రస్తుత ఖరీఫ్ రెండో పంట 2.47 లక్షల ఎకరాలకు సాగుచేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ -క్రాప్ కింద 1.98 లక్షల ఎకరాలు నమోదయ్యాయి. సుమారు 10 లక్షల పుట్లు దిగుబడి వస్తుంది అంచనా. ఇప్పటికే 50 శాతం కొనుగోలు జరిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మళ్లీ అధికారపార్టీనేతలు, దళారులు, మిల్లర్లు కొనుగోలు కేంద్రాలకు రీసైక్లింగ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర కల్పించడానికి ముందుకొచ్చింది. ప్రతేడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరకు రైతుల నుంచి పెద్ద ఎత్తున ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది. తొలి పంటకు సుమారు 270 నుంచి 300 కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకే కొనుగోలు చేస్తున్నారు. కొన్ని సార్లు రైతులకు సకాలంలోనే నగదు చెల్లిస్తున్నారు. కొన్ని చోట్ల తేమ, కొలతల్లో తేడాలున్నా ప్రభుత్వం చేయూత నిస్తుంది. మిల్లర్లు, దళారులు పెద్ద ఎత్తున తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లా వ్యాపితంగా సుమారు 2.50 లక్షల నుంచి 3 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ప్రధానంగా కెఎన్ఎం 1638, కెఎన్ఎం 733, 1010 రకాలు సాగుచేశారు. . 2025-26 ఖరీఫ్ కోసం 1 జూన్ నుంచి అక్టోబర్ వరకు పుట్టి ధర కేంద్రం రూ. 20,300 గా నిర్ణయించింది. దీనిని అమలు చేయ లేదు. 2024-25 లో ఎంఎస్పీ కింద పుట్టి రూ. 19750గా నిర్ణయించిన రేటునే ప్రస్తుత ప్రభుత్వం అమలుచేస్తుంది. ఈ ధరలు కూడా అమల్లో లేవు.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కింద రూ. 19,750 నిర్ణయించారు. ఇప్పటికే 50 శాతం వరికోతలు పూర్తి చేసుకున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వర్షాల భయంతో పుట్టి రూ.14 వేలకే కల్లాల్లో తెగనమ్ముకున్నారు. పుట్టికి 850 కేజీలు, వెయ్యి కేజీలు రైతుల నుంచి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది..

రేపటి నుంచి కొనుగోళ్లు

ప్రభుత్వం రేపటి నుంచి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనుంది. అందుకోసం జిల్లా వ్యాపితంగా 54 కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఆయా కేంద్రాల్లో నియమించారు. ప్రభుత్వం ప్రకటించిన పుట్టి రూ. 19750 చొప్పున ఆయా కేంద్రాల్లో కొనుగోలు చేస్తారు. ఇప్పటికే రైతులు 50 శాతం ధాన్యం తక్కువ ధరకే అమ్ముకున్నట్లు తెలుస్తోంది. పుట్టి రూ. 14 వేల నుంచి రూ.14,500కే దళారులు, మిల్లర్లకు ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆంక్షలు పెట్టకుండా అవకాశం ఉన్న వరకు కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

కలెక్టర్ హిమాన్షు శుక్లా

కలెక్టర్ ప్రత్యేక చొరవ..!

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు సమాచారం. వ్యవసాయ అధికారులు, రైతులు, రైతు సంఘాల నేతలతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో సర్వేపల్లి ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కావలి, కోవూరు ఎంఎల్ఏలు కావ్యకృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వాస్తవ పరిస్థితుల అధ్యయనం చేసిన ఆయన ప్రభుత్వానికి నివేదిక పంపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులను ఆదుకోవాలని, అందుకు 54 కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే 50 శాతం ధాన్యం రైతుల నుంచి మిల్లర్లు, దళారులు కొనుగోలు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం కేంద్రాలు పెడుతుండడంతో మళ్లీ ధాన్యాన్ని కేంద్రాలు తీసుకొచ్చి అమ్ముకుంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోతారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ధాన్యం రీ సైక్లింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

వరి ధాన్యం..

వాహన మిత్ర పథకం అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అందజేస్తున్న వాహన మిత్ర పథకం ఎటువంటి షరతులు లేకుండా లైసెన్స్ కలిగిన వారందరికీ అందజేయాలని జిల్లా ఆటో కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శనివారం నగరంలో ఆటో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆటో కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు జి.నాగేశ్వరరావు, ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.రాజాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ పథకానికి దరఖాస్తుదారుడు ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ లేదా మ్యాక్సీ క్యాబ్ కలిగి ఉండాలన్నారు. 31.08.2025 నాటికి యాక్టివ్‌గా ఉండాలని, దరఖాస్తుదారుడు లేదా కుటుంబ సభ్యులలో ఒకరు 31.08.2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేయబడిన ఆటో రిక్షా/లైట్ మోటార్ వెహికల్ కోసం చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని కూటమి ప్రభుత్వం నిబంధనలు విధించిందన్నారు. ఒక నెలలోపు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాలని షరతు విధించడం దారుణమన్నారు. ఆటో డ్రైవర్లకు ఈ పథకం అందజేయాలన్న లక్ష్యం కూటమి ప్రభుత్వానికి ఉంటే ఆటో డ్రైవర్ల పట్ల సానుకూల దక్పథంతో ఆలోచించి ఎటువంటి షరతులు లేకుండా ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఆటో కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ రవీంద్ర స్వర్ణ బాబు సిఐటియు నగర నాయకులు కత్తి శ్రీనివాసులు పి సూర్యనారాయణ ఆర్ శ్రీనివాసులు ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రేమ్ నివాస్, లక్ష్మీపతి, షేక్ జహీర్, ఎం రమణయ్య, రమేష్,వేణు,మోహన్, రాజా, సురేష్ నగరంలోని ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

విద్యా రంగ సమస్యలపై ఉద్యమించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు చైతన్యవంతులై విద్యారంగంలో నెలకొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా పూర్వ కార్యదర్శి ఎం.మోహన్‌రావు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఆదివారం రెండో రోజు నగరంలోని బాలాజీ నగర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా భగత్ సింగ్ 118 వ జయంతిని స్మరించుకుంటూ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. రెండవ రోజు ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం మోహన్ రావు పాఠాన్ని బోధించారు. ఆయన మాట్లాడుతూ ఏదైతే ప్రస్తుతం విద్యారంగం సంబంధించి అనేక మార్పులు జరుగుతున్నాయని వీటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశ స్వతంత్ర సమరంలో అతి చిన్న వయసులో భగత్ సింగ్ వీర మరణం పొందారన్నారని అటువంటి వ్యక్తి ఆశయాలను సాధించేందుకు విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.విక్రమ్ , వెన్ను.నరేంద్ర , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అమర్, విష్ణు, దినేష్ నాయకులు పవన్, చరణ్, ఆకాష్, ఆది, హాఫీజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎం మోహన్‌రావు

అక్రమ మైనింగ్‌లో
వందల కోట్లు రికవరీ చేయండి
సర్వేపల్లి ఎంఎల్ఏ సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

పొదలకూరు రుస్తుం మైన్ లో జరిగిన క్వార్ట్జ్ దోపిడీపై అసెంబ్లీలో సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని రుస్తుం మైన్ లో క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ వ్యవహారాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, . క్వార్ట్జ్ దోపిడీకి పాల్పడిన వారిలో కొందరు అరెస్ట్ చేశారని, సొమ్ము రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్ 7వ తేదీన రుస్తుం మైనింగ్ నిర్వాహకులు హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారని, అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవడంతో పాటు మైనింగ్ లీజు రెన్యూవల్ ప్రక్రియను లీగల్ గా చేపట్టాలని కోర్టు ఆదేశించిందన్నారు. డిసెంబర్ 16న తాను అక్రమ మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి సత్యాగ్రహం చేపట్టానని, అదే రోజు మైనింగ్ మాఫియా నాపైకి హిజ్రాలు, రౌడీలను దాడికి పంపించిందన్నారు. అర్ధరాత్రి తర్వాత పోలీసులు నన్ను బలవంతంగా అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

'ప్రకాశం'లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కరస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు:

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో నూతనంగా అడ్మిషన్ పొందిన ఫ్రెషర్స్ కోసం శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ప్రధాన అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ హాజరయ్యారు.. పూర్తి అడ్మిషన్లతో కళాశాలపై నమ్మకంతో ఆదరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు విజయ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఫ్రెషర్ విజయానికి కళాశాల ఫ్యాకల్టీ నైపుణ్యాలను వర్క్‌షాప్‌లు, ప్రత్యేక శిక్షణల ద్వారా ఎల్లప్పుడూ అప్‌గ్రేడ్ చేస్తుందని, విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని వసతులను వినియోగించి ఉన్నత స్థానాలను సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. కొత్త విషయాలను నేర్చుకోవడం, తరగతుల్లో చురుకుగా పాల్గొనడం, సమయాన్ని సమర్థవంతంగా వినియో గించడం, టీమ్ వర్క్ చేయడం, తప్పిదాల నుంచి నేర్చుకొని ముందుకు సాగడం ఫ్రెషర్స్ విజయానికి కీలకమని ఆయన సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ ఫ్రెషర్స్ కోసం మేనేజ్‌మెంట్ అందిస్తున్న మద్దతును వివరించారు. మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, భవిష్యత్ విజయానికి పూర్తి మద్దతు అందిస్తున్నదని తెలిపారు. ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన వాతావరణం, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం మేనేజ్ మెంట్ కషి, విద్యార్థుల భవిష్యత్తుపై వారి నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన చెప్పారు.ఫస్ట్ ఇయర్ హెడ్ షేక్ సూరియా షిహాబ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ చదువులోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలోనూ ముందుండాలని సూచించారు. వేడుకల్లో ఫ్రెషర్స్ ప్రదర్శించిన నత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలు వేదికను ఉత్సాహ భరితంగా మార్చాయి. గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో విజేతలకు విజయ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. విద్యార్థులతో పాటు అకాడమిక్ ఇన్చార్జ్ మీరవలి, డా.జి.ప్రసాద్, డాక్టర్ శైలేష్ కుమార్, డా.రామ్ ప్రసాద్, బాల బ్రహ్మాచారి, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్: కూరగాయల మార్కెట్ సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసి ఉన్న నిర్మాణాలు, దుకాణాలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ నందన్ ఆదేశించారు. ఏసి సుబ్బారెడ్డి కూరగా యల మార్కెట్ వెనక ప్రాంతం గుర్రం జాషువా వీధిలో కమీషనర్ పర్యటిం చారు. ప్రభుత్వ స్థలాలను, రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టకుండా, దుకాణాలు ఏర్పాటు చేయకుండా నిరంతరం అన్ని డివిజన్లలో సం బంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. కార్పొరేషన్ మాజీ మేయర్ భాను శ్రీ , వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు : ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా అడుగులు వేస్తూ శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శనివారం పెరికపాలెం వాస్తవ్యులు జంపాల రమేష్, కుమారి దంపతుల కుమార్తె వెంకట లాస్య,కుమారుడు గౌతమ్ కష్ణ,జంపాల కుమారి,కుంకు మనీషా గార్ల పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు విప్పగుంట రోడ్డులో ఉన్న పేద పిల్లలకు నూతన వస్త్రములు,ఆహారం పంపిణీ చేశారు. పట్టణంలోని ఆశ్రమాల్లో కేక్ కటింగ్ భోజనం ఏర్పాటు చేశారు.శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ మాట్లాడారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నక్ష కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నక్ష సర్వే ప్రోగ్రాం లో వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, అడ్మిన్ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు సంయుక్తంగా పాల్గొని సమన్వ యంతో ప్రాజెక్టులో సూచించిన అన్ని అంశాలను అమలుచేయాలని సూచించారు. నక్ష ప్రోగ్రామ్ ఆవశ్యకతపై ప్రజలందరికీ అవగాహన కల్పిం చాలన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు ఉన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో విద్యుత్ అధికారుల నిర్వాహకం వల్ల గుడ్లూరు-రాళ్లపాడు భారీ మంచినీటి పథకానికి సంబంధించిన పైపులైను పగిలిపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. స్థానిక ఎంఇఒ కార్యాలయం ఎదురుగా నూతనంగా విద్యుత్ స్తంభం బిగించడానికి నీటి సరఫరా పైపులైన్ మీద విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో పైపులైను పగిలిపోయింది. దీంతో గుడ్లూరులోని మెయిల్ బజార్, కమ్మపాలెం, రజక పాలెం తదితర ప్రాంతాలకు నీటి సరఫరా ఆగిపోయింది. పగిలిపోయిన పైపులన్నీ వెంటనే మరమ్మతులు చేసి నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి క్లినిక్, హాస్పిటల్ ట్రేడ్ లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ వైద్యులకు తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆలిండియా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి,ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

విద్యుత్ సేవలు మెరుగుపడాలి

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన కె. రాఘవేంద్రం శనివారం తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావును మర్యాద పూర్వకంగా కలిశారు.సిఎండి స్పందించి విద్యుత్ సేవల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఇకి సూచించారు. అనంతరం చీఫ్ జనరల్ మేనజర్ పి ఎంఎం జానకిరామ్, డైరెక్టర్ ఫైనాన్స్ (ఎఫ్ఏసి) రామ్ మోహన్ కలిశారు.

జెడ్‌పి చైర్‌పర్సన్
అరుణమ్మకు అభినందనలు

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్

ఆనం అరుణమ్మ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గా 4 ఏళ్ళు పదవీ కాలం పూర్తి చేసుకుని 5 సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పలువురు జడ్పిటిసి సభ్యులు,జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె. మోహన్ రావు,అన్ని విభాగాల కార్యాలయం సిబ్బందితో కలిసి కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలిపారు.సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ మాట్లాడారు.

కేక్ కట్ చేస్తున్న అరుణమ్మ తదితరులు

'చిలకపాటి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు. ఖాజన వెంకటశేషయ్య శనివారం కందుకూరులో కలిసి అభినందించారు. జిల్లా అధ్యక్షులు వెంకట శేషయ్య మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కులవత్తి కార్పెంటర్ ,స్వర్ణకారులు ఇతర వత్తుల వారు ఆర్థికంగా, సామాజికంగా, చాలా వెనకబడి ఉన్నారని వారి సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వేములూరు రఘురామయ్య, వంగాల మధు,కందుకూరు మండల అధ్యక్షులు వడ్లమాని శేఖర్ , మధిర మధు. ఇప్పగుంట గురు బ్రహ్మాచారి,కోమెర్ల వెంకటేశ్వర్లు, వేములూరు వీరనారాయణ, కందుకూరి వీర బ్రహ్మాచారి ఉన్నారు.

నేడు గుర్రం జాషువా జయంతి

ప్రజాశక్తి-కందుకూరు : గుర్రం జాషువా 130వ జయంతి సభ నేడు జరగనుంది. అందుకు కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ ఎంఎస్పి ఎం.ఎఫ్ తో పాటు ప్రజాసంఘాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఎంఎస్‌పి జాతీయ నాయకులు వర్ల దేవదాసు మాదిగ, ఎంఇయఫ్ జిల్లా అధ్యక్షులు కత్తి ఐజక్ మాదిగలు మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాంతారావు, ఎంఇయఫ్ డివిజన్ అధ్యక్షులు జడ రాములు,ఎంఇయఫ్ డివిజన్ ప్రధానకార్యదర్శి మున్నంగి రమేష్, టీడీపి పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఉన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరం

నెల్లూరు : దేశంలో మహిళల ఆరోగ్య భద్రత కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టితో మహిళల ఆరోగ్య భద్రత కోసం స్వస్త నారీ - సశక్తి పరివార్ అభియాన్ ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపిఎంఓ డాక్టరు రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం వైఎస్ఆర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పఠాన్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ తదితరులు మాట్లాడారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ పాల్గొన్నారు.

వదంతులు నమ్మొద్దు : ఇంటూరి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చేపట్టే ఏ అభివద్ధి కార్యక్రమమైనా, మార్పులైనా యాత్రికులు అభిప్రాయాలు, సూచనలు తీసుకున్న తర్వాతే అమలు చేస్తామని ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయంవద్ద శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మాల కొండ దేవస్థానం లో ఇటీవల జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ సందర్శన అనంతరం కొన్ని మార్పులు సూచించిన నేపథ్యంలో, ఆలయ అభివద్ధి ప్రణాళికలు మరియు వదంతులపై ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టతనిచ్చారు .త్వరలోనే ఆలయానికి నూతన పాలకమండలిని ఏర్పాటు చేయనున్నామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. తొలుత ఆలయానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆలయ అధికారులు వేద పండితులు ఘన స్వాగతం పలికారు. తదుపరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ ఇఒ చంద్రశేఖర్ వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు నార్నే రోశయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు

ఉత్పత్తి సంఘాలకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మర్రిపాడు: జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, ఆత్మ నిధులతో రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ముఖ్య నిర్వాహకులు, డైరెక్టర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని డా. ఎస్. లోకేష్ బాబు విస్తరణ విభాగం శాస్త్రవేత్త ఘనంగా నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, ఆదిశంకర డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఇన్క్యుబేషన్ సెంటర్ సీఈఓ డా. యోగా నరసింహ

మాట్లాడుతున్న డాక్టర్ లోకేష్‌బాబు

నాయుడు సభ్యులకు విలువైన సూచనలు అందించారు. వారు మాట్లాడుతూ, రైతుల ఉత్పత్తిదారుల సంఘాలు రైతుల ఆర్థిక బలోపేతానికి కీలక వేదికలని, సమిష్టిగా వ్యాపారం, మార్కెటింగ్, విలువ ఆధారం వంటి అంశాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక నిర్వహణ, సమిష్టి నిర్ణయాలు అనుసరించడం ద్వారా ఎఫ్‌పిఓ లు మరింత విజయవంతం కావచ్చని వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త హరిసాధు మత్స్య విభాగంలో గల అవకాశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. శిక్షణలో భాగంగా ఎఫ్ పి ఓ ల నిర్వహణ పద్ధతులు, మార్కెటింగ్ వ్యూహాలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ విలువ ఆధారం, ప్రభుత్వ పథకాల వినియోగం, ఆర్థిక వనరుల సమీకరణ, క్రెడిట్ సౌకర్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాలపై నిపుణులు విస్తృతమైన చర్చలు జరిపారు. శిక్షణను మరింత ఆసక్తికరంగా మార్చడానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, గ్రూప్ డిస్కషన్లు, కేస్ స్టడీస్, ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రాక్టికల్ ఎక్సర్‌సైజులు ఉపయోగించారు. ముఖ్యంగా ఖర్చు-లాభాల విశ్లేషణ మార్కెటింగ్ ప్లాన్ తయారీ వంటి విషయాలలో శిక్షణార్థులకు ప్రాయోగిక పద్ధతిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక సహాయవ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో మండలవ్యవసాయ అధికారి విజయభాస్కర్ పంటకోత ప్రయోగాలపై గ్రామ వ్యవసాయ ఉద్యానశాఖ సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వేసిన పంటను పంట కోత ప్రయోగం ద్వారా నిర్ధారణ చేసి పంట దిగుబడిని అంచనా వేయాలన్నారు. ఈ ప్రయోగం ద్వారా మండలంలో వేసిన రైతుల పంట దిగుబడిని కనుగొనవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

లోపాలను సరి చేయండి

ప్రజాశక్తి-కావలి: ఆర్.డి.ఎస్.ఎస్.లో జరిగే లోపాలను సరి చేయాలని, గ్రామీణ్యోత్రాలకు చర్యలు తీసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శనివారం అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్‌శాఖ చీకటిని పారదోలి వెలుగునిచ్చే శాఖ అని పిలుస్తారని, కానీ ఈ వెలుగు అందరికీ సమానంగా చేరపోతే, ఆ శాఖపై నమ్మకం తగ్గిపోతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం 2021-22లో ఆర్డీఎస్ఎస్ పేరుతో దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ.3,03,000 కోట్లు

మంజూరు చేసిందన్నారు. అందులో మన ఆంధ్రప్రదేశ్ వాటారూ.15,508 కోట్లన్నారు. రోజుకు 9 గంటల కరెంట్, గ్రామాలకు 24 గంటలవిద్యుత్ ఇవ్వడం పథకం ఉద్దేశమని తెలిపారు. నెల్లూరు జిల్లాకే రూ.718 కోట్ల ప్రాజెక్టులు ఆమోదమైె టెండర్ల కూడా పిలిచారని, అయితే విషయంలో మాత్రం లోపాలు కనబడుతున్నాయన్నారు. త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త స్తంభాలు,55సింఎం మందం తో ఐదు లైన్ల వైర్లు ఏర్పాటు చేయాల్సిన చోట, ఒక్కోగ్రామంలో కొన్ని బజార్లకు మాత్రమే కొత్త లైన్లు వేసి, మిగతా వీధుల్లో పాత స్తంభాలు, పాత వైర్లు అలాగే వదిలేశారన్నారు.ఈ సమస్యను తక్షణమే సరిదేయడం ప్రభుత్వ ధర్మమని, విద్యుత్ శాఖ అధికారులు ఒక సమగ్ర సమీక్ష జరిపి, ప్రతిగ్రామాన్ని ఒకే యూనిట్‌గా తీసుకొని పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ లో కోరారు.

ఆర్ఎస్ఆర్‌లో 'ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్'

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 2025 సెప్టెంబర్ 23 నుండి 27 వరకు ఉపాధ్యాయులకు ఐ, ఎన్నై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ,ఎఫ్,డి,పి వల్ల బోధన, మూల్యాంకనం, విద్యా పరిశోధనల్లో

ఉపాధ్యాయులను కృత్రిమ మేధస్సు ఏ ఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం దీని లక్ష్యం అని, తెలిపారు. ఎఫ్ డి పి లో ఏ ఐ ఫండమెంటల్స్, మెషిన్ లెర్నింగ్ బేసిక్స్, డేటా అపిక్షేషన్, చాట్ జిపిటి , ప్రాంప్టింగ్, సిరి, జెమిని, డీప్‌సీక్, ఎడ్యుకేషన్, మ్యాజిక్ స్కూల్ వంటి సాధనాల ఆచరణాత్మక ఉపయోగాలపై సెషన్లు జరిగాయని తెలిపారు. అధ్యాపకులు పార్శ్య ప్రణాళిక సృష్టి, క్విజ్ డిజైన్, ప్రెజెంటేషన్ బిల్డింగ్, విద్యార్థి, విశ్లేషణ ప్రాజెక్టులలో చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్, ఏఐ ఎక్స్పర్ట్ ఎస్. వెంకట్ రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ఐక్యు ఎసి ఇన్‌ఛార్జి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి పొంగూరు క్లస్టర్ కు చెందిన రైతులు 1020బేళ్లను వేలానికి తీసు కొచ్చారు. వీటిలో పలు కంపెనీల వారు 744బేళ్లను కొనుగోలు చేశారు.266బేళ్లను వివిధ రకాల కారణాలతో తిరస్కరించారు. వాటిలో ఎస్ ఎస్ 110,ఎస్ బి 141ఆర్ ఆర్ 07,సి ఆర్ 08ఉన్నాయి.అధిక బరువు ఉన్న 10బేళ్లను వేలానికి తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 340,కనిష్ట ధర రూ. 83, సగటు ధర 179.85.ఈ వేలంలో 10మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

వైసిపి కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు: వైసిపి కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గం లోని నాయకులు ,కార్యకర్తల తో శనివారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్



మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి ,షేక్ రఫీ ,ముప్పవరపు కిషోర్, ఈదర రమేష్, బిల్లా రమణయ్య, చీమల రాజా, వల్లూరి కోటేశ్వరరావు, కట్టా హనుమంతరావు, బడ్డిపూడి జయరాం, పాలపర్తి అమర్నారెడ్డి, కాల్లగడ్డ ప్రసాద్, చల్లా కాబట్టయ్య, కాపులూరు మధు, కానగాల ప్రసాద్, దస్తగిరి భాష, తుళ్ళూరి ఆదిలక్ష్మి, వసంత లక్ష్మీధరణి తదితరులు పాల్గొన్నారు

మాణిక్యరావును కలిసిన మోషే

ప్రజాశక్తి-కందుకూరు: జిడిపి అధికార అధికార ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు ఉలవపాడు నుంచి మిర్యాలగూడ వెళ్తుండగా మార్గమధ్యంలో కరేడు ర్యాంప్ దగ్గరలో హ్యాపీ పుట్టి హోటల్ వద్ద నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే శనివారం

మర్యాదపూర్వకంగా కలిశారు.ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రవిసూతల రమేష్, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు చిరుతోటి గిరిబాబు గొడపేరి మరియదాసు , జడ భాస్కర్ రావు , పేముల నల్లయ, ఏసుపోగు యోహాను , ఎండ్లూరి రవి బాబు తదితరులు మాణిక్యరావును కలిసిన వారిలో ఉన్నారు.

శ్రీ లలితాదేవి అలంకారంలో జ్వాలాముఖి అమ్మవారు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: దేవీశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా పట్టణంలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో శనివారం శ్రీ లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కొలగని మస్తానయ్య, లక్ష్మి, నలిశెట్టి వెంకట మహేష్, వెంకట సుభాషిణి, చిల్లర యశ్వంత్, కల్యాన, పెట్టె సాయినగర్-పుష్ప, ఆదిత్య, మోక్షిత్, మన్విత్ ల ఉభయకర్తలుగా వ్యవహరించారు. శ్రీ లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్వస్తనారీ స్వశక్త్ పరివార్ అభియాన్

మర్రిపాడులో

బిట్రగుంటలో

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ఆదేశానుసారం స్వస్తినారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గ్రామ శ్రీనివాసులునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కాలంలో కలుషితమైన ఆహార పదార్థాలు తినడం ద్వారా మహిళలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ప్రభుత్వం వారు నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చునని తెలియజేశారు. ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే తద్వారా ఇల్లు, గ్రామం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. గతంలో కేన్సర్ పేషెంట్లు అరుదుగా ఉండేవారని కానీ ప్రస్తుతం గ్రామాలలో అనేకమంది కేన్సర్ బారిన పడుతున్నట్లు తాను గమనించానన్నారు. ఈ పరిస్థితుల నుండి బయటపడేందుకు తరచుగా వైద్య ఆరోగ్య శాఖ వారు నిర్వహించే కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొనుట ద్వారా ఆదిలోనే ఈ వ్యాధి నుండి బయట పడవవచ్చునని తెలియజేశారు. సీడీపీఓ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలను అరికట్టుట ద్వారా స్త్రీలకు కలిగే అనేక రుగ్మతల నుండి కాపాడు వచ్చునని, పౌష్టికాహార ఆవశ్యకత గురించి తెలియజేశారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జగన్మోహన్, కృపవరం, ఎం.ఎల్.హెచ్‌పిలు, పాల్,హెల్త్ అసిస్టెంట్లు, పెంచలరావు, ఎఎన్ఎం పర్వీన్‌లు, ఆశ నారాయణమ్మ, మాధవి, 104 మస్తాన్, ప్రసన్న పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం బోగోలు మండలం, విశ్వనాథరావుపేట సచివాలయంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొవ్వూరు పల్లి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 51 మందికి పరీక్షలు నిర్వహించామని, గర్భిణులకు పౌష్టికాహారం.గర్భాశయ కేన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, నోటి కేన్సర్ కి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రక్తదానం, అవయవ దానం గురించి గ్రామంలోపలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆరోగ్యంగా అన్ని రంగాలలో ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గండూరి మంజుల, ఎఎంసి డైరెక్టర్ ,ఎల్ ,సుధీర్ బాబు, వార్డ్ సభ్యులు చిలక జానకి రామయ్య, సి హెచ్ ఓ నజీమనిసా, కార్యదర్శి జాలరామయ్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పొగాకును అధికంగా సాగుచేయొద్దు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు 26,27 పొగాకు వేలం కేంద్రాలలో పొగాకు పంట నియంత్రన ,పొగాకు ప్రత్యామ్నాయ పంటల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించే బ్రెజిల్ , చైనా, జింబంబే, మలవియ, టాంజానియా మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉందన్నారు.ఈ సంవత్సరం మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చునని రైతులకు తెలియజేశారు. అందువల్ల రైతులు ఎవరూ కూడా అధిక ధరలకు బ్యారన్‌లు, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దు అని హెచ్చరించారు. అంతర్జాతీయ మార్కెట్ ని దష్టిలో ఉంచుకొని పొగాకు సాగుచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారులు యం.కిరణ్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం

మాట్లాడుతున్న చైర్మన్ యశ్వంత్‌కుమార్

మార్కెట్ ను గమనించుకుంటూ రైతులకు ఇచ్చిన రిజిస్టర్డ్ ఏరియా లోనే మంచి నాణ్యతగా గల పొగాకును పండించు కోవాలని లెక్కకు మించి పండించి నష్టపోవొద్దు అని తెలియచేశారు.ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకం గా ఉండకపోవచ్చునని, మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలిపారు. పొగాకు లో పొటాసియం వాడకం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. పొగాకు మండేలమీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుంది అని తెలియచేశారు. కావున రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలని కోరారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యతో ప్రజలు బేజార్..

ప్రజాశక్తి-నెల్లూరు

నగర వాసులు ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారు. దసరా పండుగ నేపథ్యంలో దేవాలయాలకు వెళ్లే వారు, నూతన వస్త్రాలు కోనుగోలు చేసే వారు, తమ అభిమాన నటుడి సినిమాలు రిలీజ్ కావడంతో సినిమా హాళ్లకు వెళ్లేవారు ప్రయాణించే ద్విచక్రవాహనాలతో నగరంలోని రోడ్లన్నీ రద్దీగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రామలింగాపురం అండర్ బ్రిడ్జి రహదారి నిర్మాణ పనుల కారణంగా నగరంలోకి వెళ్ళాల్సిన ప్రజానీకం మాగుంట లే అవుట్, విజయమహల్ గేట్ ప్రాంతంలోని బాక్స్‌టైప్ బ్రిడ్జి వైపు ప్రయాణాలు సాగిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ప్రముఖ కూడళ్లలో వాహనాలకు ఛలానాలు విధించే కార్యక్రమంలో బిజిబిజిగా గడిపేస్తున్నారే తప్ప ట్రాఫిక్ సమస్యకు పరిష్కారించడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న వాహన మిత్ర పథకంలో లబ్ది పొందేందుకు సుమారు 16 నియమ నిబంధనలు విధించడంతో వాటిని వ్యతిరేకిస్తూ, లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కి ఈ పథకం వర్తింప చేయాలంటూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. 11వ డివిజన్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో రేషన్ షాపు ఏర్పాటు చేయాలంటూ ఐద్వా నగర కమిటీ సభ్యులు ఆందోళన చేపట్టారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ సక్రమంగా నిర్వహించడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకు వచ్చి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయడం లేదని, కార్డుల కోసం సచివాలయం వద్దకు వెళ్లే సిబ్బంది సక్రమంగా సమాదానాలు ఇవ్వడం లేదంటూ ఐద్వా నగర కమిటీ నాయకులు అర్బన్ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చెస్తామంటూ తెలిపారు. స్థానిక 31వ డివిజన్ ప్రాంతంలో ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు సరఫరా అవుతున్న నీరు పచ్చంగా .పురుగులు. గుర్రపు డక్కతో , ముక్కుపుటలు అదిరిపోయే విధంగా దుర్గంధభరితమైన వాసనలు వెదజల్లుతూ ,ఎర్రగా బురదతో కూడిన నీరు సరఫరా అవుతుంది. ఈ నీటిని తాగి ప్రజలు పలువు విషజ్వరాల భారిన పడి తీవ్రమైన అనారోగ్యంతో వైద్యచికిత్సల నిమిత్తం వైద్యశాలలకు క్యూ కడుతున్నారన్నారు. అంటు వ్యాధులు సైతం ప్రబలుతున్నాయన్నారు. ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై తమ ఆరోగ్యాన్ని, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోనేందుకు రూ.20ల నుంచి రూ. 30 లు చెల్లించి క్యాన్ వాటర్‌ను కోనుగోలు చేయాల్సి వస్తుంది. కార్పోరేషన్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సిపిఎం శాఖ సభ్యులు ఆందోళన చేపట్టారు. 21 వ డివిజన్ పరిధిలోని కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ 20,21 వ డివిజన్ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కొండాయపాళెం గేటు ప్రాంతంలో సంతకాల సేకరణ శిభిరాన్ని రెండు రోజులు పాటు నిర్వహించారు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు, సిపిఎం శాఖ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పాత్రం లో చాలా మంది భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, వివిధ వృత్తులు చేసుకునే పేదవారు, ఉద్యోగాల నిమిత్తం వెళ్లే ఉద్యోగులు ఎక్కువగా ఈ గేటు నుంచి ప్రయాణం చేస్తుంటారు. రైల్వే గేటు వేయడం వల్ల ఎక్కువ సమయం గేటు వద్ద వాహన దారులు, స్థానిక ప్రజలు వేచి చూడవలసిన పరిస్థితి ఉన్నదని, తక్షణం ప్రభుత్వం స్పందించి బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం పార్టీ 25వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా మూతబడిన వాటర్ ప్లాంట్ ను రిపేరు చేయాలని కలెక్టర్ , కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసిన నేపథ్యంలో జిల్లా అధికారుల్లో కాస్తా కదలిక వచ్చినట్లుంది. శుక్రవారం బుజబుజనెల్లూరు ప్రాంతంలోని వాటర్ ప్లాంట్‌ను సచివాలయ ఏఈ పరిశీలించారు. ప్రస్తుత దేవాదాయ శాఖ మంత్రి, అప్పటిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న సమయంలో ఆయన చేతుల మీదుగా ఈ ప్లాంట్ ప్రారంభించారని గుర్తు చేశారు. కాలక్రమేణ ఈ ప్లాంట్ ఆలనా, పాలనా పట్టించుకోకుండా చిన్నపాటి మరమ్మత్తులు నిర్వహించేందుకు సైతం స్పందించకుండా జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ఈ కారణంగా ఈ వాటర్ ప్లాంట్ ఉన్న స్థలంపై కొంత మంది భూ కబ్జాదారుల కన్ను పడిందని, వాటర్ ప్లాంట్‌ను ఈ ప్రాంతం నుంచి తరలించి తమ జేబులు నింపుకొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం యువత భవితకు బంగారు బాటలు వేద్దామని డివైఎఫ్ఐ నగర కమిటీ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా శుక్రవారం వెంకటేశ్వరపురం ప్రాంతంలో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు.

వీక్షణం

కొనసాగుతున్న శరన్నవరాత్రులు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పొట్టి శ్రీరాములు వీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రులు ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. ఐదో రోజు శ్రీ వాసవి మాత రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇన్నమూరి సుధాకర్ రావు, ఇన్నమూరి వెంకట్రావు, ఇన్నమూరి శ్రీను వాసులు దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

రత్నరాజుకు అభినందన

ప్రజాశక్తి-కావలి: కావలి సబ్ జైలును సందర్శించిన జిల్లా సబ్ జైళ్ల అధికారి రత్నరాజును జిల్లా సెంట్రల్ జైళ్ల సోషల్ ఇంకుబేషన్ కమిటీసభ్యులు లోక్ అదాలత్ సభ్యులు మాలకొండా రెడ్డి శనివారం కలసి అభినందనలతో సత్కరించారు. నూతనంగా జిల్లా సబ్ జైల్లో అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రత్నరాజు సమర్థవంతమైన అధికారిగా మంచి పేరు తెచ్చుకొని, ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కావలి సబ్ జైలు అధికారి చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి: కావలి సబ్ జైలులో కావలి మండలన్యాయసేవాధికారిక చైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు మండల లీగల్ ఎయిడ్ మెంబరు ఐ. సాయి ప్రసాద్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజంలో గౌరవం గా జీవించాలని అక్కడున్న ఖైదీలకు తెలిపారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందించే ఉపాధి అవకా శాలు వినియోగించుకొని జైలు నుంచి బయటకు వెళ్లి న తర్వాత సమాజం లో గౌరవంగా జీవించాలన్నారు. అక్కడున్న రిమాండు ఖైదీలకు వివరించారు. కార్య క్రమంలో పిఎల్ సి. హెచ్ అశోక్, జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎయిడ్స్ నివారణ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని వ్యాధి నిర్మూలన పై విస్తత ప్రచారం అవసరమని పలువురు వక్తలు అన్నారు శనివారం పట్టణంలోని పలు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్ స్వచ్ఛంద సంస్థ ఆత్మకూరు లోని వివిధ గ్రామాలలో ఎల్‌ఇడి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కలిగించారు.కార్యక్రమంలో సార్డ్ స్టాఫ్ సుస్మిత, సునంద, కవిత, నూర్జహాన్, సుగుణ, ఉమ పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి: విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలోలి కావలి,5 వార్డు కాలేరి గుంట గిరిజనకాలనీలో కావలి వాస్తవ్యులు అలహరి వెంకటేశ్వర్లు, రాధి కాదేవి దంప తుల ప్రియ పుత్రిక, డాక్టర్. శశిమేఘన జన్మదినం సందర్భంగా శని వారం గిరిజ నులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. ముందుగ, గిరిజన కాలనీ వాసుల హర్ష ధ్వనుల మధ్య భారీ కేక్ కట్ చేశారు. తదుపరి భోజనపాకెట్లు, అరటిపండ్లు, బిస్కెట్ పాకెట్లు,పంపిణి చేశారు.

ముత్తుకూరులో అన్నదానం

ప్రజాశక్తి-ముత్తుకూరు: తమకుమారుడు నీలం వెంకట సాయి నిఖిత్ 14వ వర్ధంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామని మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున్ యాదవ్ శనివారం తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని ప్రతి సంవత్సరం చేస్తున్నామని తెలియజేశారు.

సిద్దేశ్వరంలో పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి: సీతారామపురం మండలం, సిద్దేశ్వరంలో వెలసి ఉన్న ఘటిక సిద్దేశ్వర స్వామిసమేత ఇష్టకామేశ్వర దేవ స్థానం లో జరిగే ప్రత్యేక పూజలలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకునే పండుగని ఈ మాసంలో అమ్మవారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరారు.

In the Court of the Principal Senior Civil Judge Court at Kakinada

E.P. No. 6/2020 in O.S. No. 98/2017

Between:
Kanikella Subba Rao ...*DHr/ Plaintiff*
AND
Potluri Ravi and another ...*JDrs/ Defendants*

To:
Potluri Ravi, S/o. Subba Ramayya, Job: SGT Mandal Parishad Unnata Patasala,Bodagudipaadu, Dhaga Darthi Mandal, Nellore District.

పై నెంబరు అమలు గ్రంథములో 1వJDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 07-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ROWTHU SHANMUKHI KRISHNA RAO
Advocate, Kakinada
Cell: 9292000842

Before The Principal Motor Accidents Claims Tribunal : Nellore

M.V.O.P.No. 264 / 2025

1. Mutyala Koteswaramma and 3 others - Claimants
Vs
1. Anjuru Ankaiah and another - Respondents

Notice

To,
R1. Anjuru Ankaiah,
S/o **Chandraiah,** Rider cum owner of offending Two wheeler vehicle bearing No. AP-39-RT-6143, Kamati Street, Kukkalagunta, Nellore City.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఈదూరు భాస్కరయ్య, ఎం.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94402 02889**

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింటు అయిన **కొండిశెట్టి వెంకట రమణయ్య,** తండ్రి **క్రిష్ణయ్య,** పోస్టల్ కాలనీ, ఎ.కె.నగర్, నెల్లూరు. యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు **తేది: 15-09-2025 న ఒరిజినల్ రిజిష్టరు లింక్ డాక్యుమెంట్లు నెం.33/2004** మరియు **డాక్యుమెంటు నెం.20062/2004** వేదాయపాళెం సెంటరు దగ్గర జెరాక్స్ తీసుకొని మా బంధువు ఇంటికి చైతన్య నగర్‌కు మోటార్ బైక్‌లో తీసుకొని పోవుచుండగా **ఒరిజినల్ రిజిష్టరు లింక్ డాక్యుమెంట్లు 33/2004** మరియు **20062/2004** మార్గమధ్యలో పడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు లింక్ డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

వి.ధనమ్మ, ఎం.ఎ., బి.ఎల్., బి.ఇడి.,
అడ్వకేటు, ఫతేఖాన్‌పేట,
సిటీ హైట్స్ అపార్ట్‌మెంటు, నెల్లూరు.
సెల్ : **63050 20271**

In the Court of the I Addl. District Judge : Nellore

E.P.No. 114 / 2024
O.S.No. 2 / 2017

1. Devireddy Usha Reddy,
Rep.by her GPA agent and 2nd DHR **Devireddy Ashwin Reddy**
2. Devireddy Ashwin Reddy
3. Devireddy Anusha Reddy, Rep.by her GPA agent and 2nd DHR **Devireddy Ashwin Reddy** - DHRs / Plaintiffs
Vs
1. Shaik Khaleel Ahamed @ Khaleel Basha and 7 others - JDRs/ Defendants

Notice

To,
JDR-2. Thalapaneni Haribabu,
S/o **Hazarathaiah,**
residing at 25-1-2032, 8th Street, Nethaji Nagar, Near Water Tank, Podalakur Road, Nellore City.
JDR-6. Yagnamurthy Murali Mohan, S/o **Krishnamurthy,** residing at 19/43, Balaji Nagar, Nellore City.

పై నెంబరున డిక్రీ హోల్డర్స్ E.P.లోని "సి" షెడ్యూలు ఆస్తులను స్వాధీన పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో మీకు నోటీసు నిమిత్తం **తే13-10-2025ది**కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. District Judge : Nellore.

A.S.No. 140 / 2024

1. Ponneri Hari Krishna
2. Ponneri Murali
3. Ponneri Sankar - Appellants
Vs
1. Ponneri Sreenivasulu (Died) and 4 others - Respondents

Notice

To,
R4. Ponneri Rohith Babu,
S/o Late **Sreenivasulu,**
resident of D.No. 15-3-11, Gotuvari Street, Brindavanam, Nellore City.

పై నెంబరున అప్పిలెంట్స్ తే21-11-2024ది న నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.98/2019 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే17-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.శ్రీనివాసన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. District Judge : Nellore.

I.A.No. 2 / 2025
A.S.No. 140 / 2024

1. Ponneri Hari Krishna
2. Ponneri Murali
3. Ponneri Sankar- Petitoners/ Appellants
Vs
1. Ponneri Sreenivasulu (Died) and 4 others - Respondents / Respondents

Notice

To,
R4. Ponneri Rohith Babu,
S/o Late **Sreenivasulu,**
resident of D.No. 15-3-11, Gotuvari Street, Brindavanam, Nellore City.

పై నెంబరున పిటిషనర్లు / అప్పిలెంట్స్ పై తెలిపిన కోర్టులో స్టే పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు సదరు స్టే పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం **తే17-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.శ్రీనివాసన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనర్లు / అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No. 149/2024
O.S.No. 254/2022

తూపిలి నిర్మలమ్మ ...Dh.r
వర్సెస్
1.కాలకం జేరి నాగమణి @కె.యన్. నాగమణి
2.కాలకంజీరి లక్ష్మి ...Jd.rs

నోటీసు

To:
Jdr No. 1
కాలకం జేరి నాగమణి @ కె.యన్. నాగమణి, భర్త లేట్ నాగరాజు, రెసిడెంట్ ఆఫ్ కోదండ రామాపురం, మనుబోలు గ్రామం మరియు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై ఇ.పి.లోని డిక్రీహోల్డర్, గూడూరు సీనియర్ సివిల్‌జడ్జిలో Jdrs కి సంబంధించిన అమౌంట్ అటాచ్‌మెంట్ చేయమని కోరుచు మీపై నెంబరుగల ఇ.పి.ని దాఖలు చేసియున్నది. సదరు ఇ.పి.మీ నోటీస్ నిమిత్తం తేది 14.10.2025తేదీన వాయిదా పడియున్నది. ఆ దినం మీరుగానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ పై కోర్టులో ఉదయం 10:30 గం॥లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల సదరు ఇ.పి. మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
కె.వెంకటక్రిష్ణయ్య
అడ్వకేట్, తరపు న్యాయవాది, గూడూరు
సెల్: 9440113977